APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 07 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 267 | పేజీలు : 12 | వెల : 5/-



**పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు**

2 లో..

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్





# ధరలు రైజింగ్!

- ఆదాయం కోసం అడ్డగోలు నిర్ణయాలు
- భూముల విలువలకు తోడు..మద్యం ధరలు
- ఈ నెలలోనే మద్యం ధరలు పెంచే యోచన
- సామాన్యులపై పెరగనున్న ఆర్థిక భారం

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువలను పెంచేసింది. ఆదాయం సమకూర్చుకోవడం లక్ష్యంగా ఎట్టకేలకు శుక్రవారం నుంచి అమలులోకి తెచ్చింది. మరో వారం పదిరోజుల్లో మద్యం ధరలు కూడా పెరగనున్నాయి. ఒక్కో బాటిల్‌పై 80 నుంచి వందవరకు పెంచుతారన్న ప్రచారం సాగుతోంది. తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. పెరిగిన ధరలు ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. లిక్కర్ తయారీ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం మద్యం ధరలను పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం. ముడి సరుకుల ధరలు,రవాణా ఖర్చులు బాగా పెరిగిన నేపథ్యంలో మద్యం ధరలను కూడా పెంచాలని లిక్కర్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈమేరకు ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉంది. భూముల ధరలు పెంచడం, మద్యం ధరలు

మిగతా 2వ పేజీలో..



# కాంగ్రెస్ పాలనలో పాలమూరుకు ద్రోహం

- తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టే కుట్ర
- సాగునీటి సలహారుగా ఆంధ్రాప్రాంత వ్యక్తి
- మీడియా సమావేశంలో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**

కాంగ్రెస్ పాలనలో అన్ని జిల్లాల కంటే ఎక్కువ నష్టం మహబూబ్‌నగర్‌కు జరిగిందని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆంధ్రా వ్యక్తిని సాగునీటి సలహాదారుగా పెట్టి తెలం గాణకు అన్యాయం చేశారని

మిగతా 2వ పేజీలో..



**రెండున్నరేళ్లుగా తట్టెడు మట్టి తీయలేదు**

- ఇప్పుడేమో హడావిడి చేస్తే ఎలా నమ్మాలి
- సిఎం తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

2 లో..





**208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష**

- సోషల్ మీడియా ప్రచారాలతో జాగ్రత్త
- జిల్లాల కలెక్టర్లకు సిఎస్ దిశానిర్దేశం

2 లో..



**సహారా ఎడారిలో మృత్యు ఘోష**

- నీళ్లు లేక 49మంది మృతి

2 లో..

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

- ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి, నీలగిరివార్త :**



రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు

మిగతా 2వ పేజీలో..

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

- ముందస్తు చర్యలకు సిద్ధం కండి
- ధాన్యం కొనుగోళ్లు, సిఎం పర్యటనలపై జాగ్రత్తలు
- కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ ఆదేశాలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**



తెలంగాణలో వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా

మిగతా 2వ పేజీలో..

# మద్యనిషేధ హామీని గాలికొదిలేసిన జగన్

- సిపిఎస్ రద్దు చేస్తామని మోసం చేసిన వైసిపి
- జాబ్ క్యాలెండర్ పేరుతోనూ మోసం చేశారు
- టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో భేటీ
- చంద్రబాబు విమర్శలు

**అమరావతి, నీలగిరివార్త :**



మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులెత్తేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు విమర్శించారు. వైసీపీ హయాంలో సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని చెప్పి ఎందుకు పక్కన పెట్టేసిందని ప్రశ్నించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని గొడ్డలి పార్టీ

మిగతా 2వ పేజీలో..



**గిగ్ వర్కర్లుగా మహిళలు**

- స్త్రీ రైడ్ ప్రోగ్రామ్ కింద 55మందికి శిక్షణ
- 'స్త్రీ రైడ్' ప్రాజెక్టును ప్రారంభించిన డిజీపీ సీవీ ఆనంద్

2 లో..

**జైలుకు బ్రహ్మానాయుడు**

- గండిపేట భూకబ్జా కేసు
- బొల్లాకు 14రోజుల రిమాండ్
- చంచల్‌గూడ జైలుకు తరలింపు

2 లో..

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

- ఇదే తమ మొదటి డిమాండ్..కొనసాగిస్తాం కూడా
- ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్య వహించాల్సిందే
- కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద ధర్నా..
- పాల్గొన్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**



నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించిఅభిజీత్ దీప్కే మాట్లాడుతూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంత మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్ల నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలని ఆయన

మిగతా 2వ పేజీలో..

# ప్రభుత్వ భూములు ధారాదత్తం!

- పెద్దలకు దోచిపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్
- భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**



రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా.. పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర

మిగతా 2వ పేజీలో..

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఎదురెదురుగా ఢీకొన్న ట్రక్కులు
- 8మంది ప్రయాణికులు దుర్మరణం

**చండీగఢ్, నీలగిరివార్త డెస్క్ :**

పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్–ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా 15మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులంతా ఇటీవల మృతిచెందిన తమ బంధువు అస్థికలను నీటిలో కలిపేందుకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి గురైన వారిని జలాలాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. బాధితులు తమ బంధువు అస్థికలను తీసుకుని బియాస్‌లోని రాధా సోమీ దేరాకు శనివారం ఉదయం ప్రయాణం మొదలుపెట్టారు. సుమారు 25 మంది మహీంద్రా పికప్

మిగతా 2వ పేజీలో..



# 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష

**హైదరాబాద్, నీలగిరివార్త :** జూన్ 21న జరగనున్న నీట్ పరీక్ష ఏర్పాట్లపై తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24 నగరాల్లో 72,956 మంది విద్యార్థులు నీట్‌కు హాజరు కానున్నారని చెప్పుకొచ్చారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, విద్యుత్, తాగునీరు, రవాణా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సూచించారు.

# సహారా ఎడారిలో మృత్యు ఘోష

## నీళ్లు లేక 49మంది మృత్యువాత



**సహారా, నీలగిరివార్త డెస్క్ :** పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు. చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టత లేదు.

# గిగ్ వర్కర్లుగా మహిళలు

## 'స్త్రీ రైడ్' ప్రాజెక్టును ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, నీలగిరివార్త :** గిగ్ వర్కర్లలో ఇప్పుడు మహిళలు కూడా చేరబోతున్నారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో స్త్రీ రైడ్స్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. 55 మంది మహిళలకు డ్రైవింగ్ నేర్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పుకొచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మవిశ్వాసం, సమాజంలో వారి భద్రతను పెంపొందించడమే ధ్యేయంగా తెలంగాణ పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విమెన్ సేఫ్టీ వింగ్, రాష్ట్ర రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'స్త్రీ రైడ్' ప్రాజెక్టును హైదరాబాద్‌లో డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. మహిళలు రవాణా, డెలివరీ రంగాల్లో స్వయం ఉపాధి సాధించేలా ప్రోత్సహించేందుకు ఈ-బైక్స్, ఈ-ఆటోలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తొలి విడతలో 55 మంది మహిళలకు స్త్రీ రైడర్లుగా అవకాశం కల్పించారు. అంబర్‌పేట పోలీస్ లైన్స్‌లో వీరికి టూ వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చారు. 55 మంది మహిళలకు ఈమేరకు డ్రైవింగ్ లైసెన్సులు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు సురక్షిత రవాణా సేవలు అందించేలా ఈ కార్యక్రమం చేపట్టారు. జొమాటో, స్విగ్గీ తరహా డెలివరీ సేవల్లో మహిళల భాగస్వామ్యంపై డీజీపీ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ భూములు ధారాదత్తం!

మొదటిపేజీ తరువాయి..

సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని..వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

# కరీంనగర్‌లో కూలిన లిఫ్ట్

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి తప్పిన ప్రాణాపాయం

**కరీంనగర్, నీలగిరివార్త :**

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పెను ప్రమాదం తప్పింది. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు కరీంనగర్‌కు ఎమ్మెల్యే వెళ్లారు. అయితే, కెమిస్ట్ భవన్ రెండో అంతస్తు నుంచి దిగుతూ లిఫ్ట్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక కారణాల వల్ల లిఫ్ట్ ఒక్కసారిగా రెండో అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్‌కు పడిపోయింది. ప్రమాద సమయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లితో పాటు లిఫ్ట్‌లో మరో ఆరుగురు ఉన్నారు. ఏం జరుగుతుందో అర్థం కాక వారంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది వెంటనే స్పందించడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడటంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు, ఎమ్మెల్యే కవ్వంపల్లి లిఫ్ట్ ప్రమాదానికి గురయ్యారని తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, ఆయన అభిమానులు ఆందోళన చెందారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం
- హర్మూజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు

**టెహ్రాన్, నీలగిరివార్త డెస్క్:**



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు, దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మూతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్లపై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇరాన్-అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది.

# జైలుకు బ్రహ్మనాయుడు

- గండిపేట భూకబ్జా కేసు
- బొల్లాకు 14 రోజుల రిమాండ్
- చంచల్‌గూడ జైలుకు తరలింపు



**హైదరాబాద్, నీలగిరివార్త :** గండిపేట భూకబ్జా కేసులో అరెస్టైన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ఉప్పరపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను చంచల్‌గూడా జైలుకు తరలించారు. భూకబ్జా కేసులో నిందితుడిగా ఉన్న బొల్లా బ్రహ్మనాయుడిని సైబరాబాద్ పోలీసులు తమిళనాడులోని కాంచీపురంలో అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో భాగంగా స్టేట్‌మెంట్ నమోదు చేసిన అధికారులు, ఆ తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. బొల్లా బ్రహ్మనాయుడిని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారనే సమాచారం అందడంతో వైసీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా పోలీస్ స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించ లేదు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నార్సింగి పోలీస్ స్టేషన్ నుంచి బొల్లా బ్రహ్మనాయుడిని కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వాదనలు విన్న కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది.

# రెండున్నరేళ్లుగా తట్టెడు మట్టి తీయలేదు

## సిఎం తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :** రెండున్నరేళ్లయినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి విమర్శించారు. ఇప్పుడు పూర్తి చేస్తామని అంటే ఎలా నమ్ముతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేస్తానని అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కదిలిందని అన్నారు. ఇప్పుడు అకస్మాత్తుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్‌కు ప్రేమ పుట్టిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లపాటు పాలమూరు-రంగారెడ్డిని పడావు పెట్టిందని మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డికి రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టులు పూర్తి చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రైతులకు నీళ్లు ఇవ్వలేనే సోయి లేదని అన్నారు. 10 శాతం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఏడాది సమయం కావాలని అంటుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పూర్తి కాలేదని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌ను కాంగ్రెస్ సర్వనాశనం చేసిందని లక్ష్మారెడ్డి విమర్శించారు.

# ధరలు రైజింగ్!

మొదటిపేజీ తరువాయి..



పెంచడం ద్వారా ఉచిత పథకాలకు ఢోకా లేకుండా చూసుకుంటున్నారు. అలాగే భూములను కూడా ఎక్కడికక్కడ తెగనమ్ముతున్నారు. ఇదిలా వుంటే ఈసారి భూముల విలువలు పెరుగుతాయనే అనుమానంతో ఆస్తుల క్రయ, విక్రయదారులు గురువారం వరకు పెద్దమొత్తంలో స్లాట్లు బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తాజాగా,భూముల మార్కెట్ విలువలు రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రాగానే రిజిస్ట్రేషన్లు తక్కువ సంఖ్యలో అయ్యాయి. ప్రతి జిల్లాలో సగటున 50 శాతం వరకు భూ విలువలు పెరగ్గా, కమర్షియల్ ప్రాంతాల్లో భారీగా పెంచారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు పెద్దగా పెంపు లేదని చెబుతున్నా,ప్రాంతాల వారీగా పెరిగిన మార్కెట్ విలువలను చూస్తుంటే రిజిస్ట్రేషన్ల భారం అధికంగానే ఉంది. భూముల ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలతో పాటు అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న చోట మార్కెట్ విలువలను 50శాతం మేర పెంచారు. గ్రామీణ, పట్టణాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేసి శాస్త్రీయంగా మార్కెట్ విలువలను సవరించామని అధికారులు చెబుతున్నా,ఆస్తుల క్రయ విక్రయదారులకు భారీగానే భారం మోపారని తెలుస్తోంది. ధరలు పెరుగుతాయని ముందస్తు సమాచారం తోనే పాత ధరలకే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పలువురు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. మార్కెట్ విలువలు పెరగడంతో స్టాంపు డ్యూటీ, ఇతర రిజిస్ట్రేషన్ చార్జీల భారం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అధికంగానే ఉండనుంది.

# కాంగ్రెస్ పాలనలో పాలమూరుకు ద్రోహం

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ఏపీకి నీళ్లు తీసుకుపోయి పాలమూరును ఎండబెడతారంటఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిన్న మంత్రి, ముఖ్యమంత్రి మాటలకు ప్రజల నుంచి స్పందన లేదని తెలిపారు. ఇప్పటికైనా చిల్లర మాటలను సీఎం రేవంత్‌రెడ్డి మానుకోవాలని హితవుపలికారు. పాత చింతకాయ పచ్చడిలా రేవంత్ రెడ్డి ప్రసంగం ఉందని ఎద్దేవా చేశారు.మహబూబ్‌నగర్‌లో శనివారం ఉదయం మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పర్యటన గురించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూశారని తెలిపారు. కానీ ఉమ్మడి జిల్లా ప్రజలకు సీఎం ఇచ్చింది ఏమీ లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి వచ్చి కేసీఆర్ కట్టిన పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను పరిశీలించిన వెళ్లారని తెలిపారు. కర్ణాటక జల దోపిడీకి మనం నిధులు ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును సీఎం ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. ఇప్పటికే జూరాలకు చుక్కనీరు వస్తలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులను పడావు పెడుతున్నదని విమర్శించారు. కర్ణాటకలో చర్చలు కొలిక్కి రాకుండానే బ్యారేజి కమ్ బరాజ్‌లపై ఎలా ఏరియల్ సర్వే చేశారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు చంద్రబాబు ఎన్‌వోసీ ఇస్తే బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తానని అంటున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ జల హక్కులపై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మీరు తిరిగే రిజర్వాయర్‌లు కట్టింది కేసీఆర్ కాదా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు నిర్మాణానికి తట్టెడు మట్టిని కూడా రేవంత్ ప్రభుత్వం తీయలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసింది 45 కిలోమీటర్ల కాలువలు అని.. అందులో41 కిలోమీటర్ల కాలువలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మొత్తం రూ.33,500కోట్ల పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రెస్ చేసిందని చెప్పుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి పనుల జాప్యానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

మొదటిపేజీ తరువాయి..

ఇవి. వరిరైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు.కాళ్లలో కట్టెలు పెట్టినా మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడే వాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండ లేదా? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు.కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మోదీనిచూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు. ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని పేర్కొన్నారు.

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

మొదటిపేజీ తరువాయి..

చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా సదుపాయాలు కల్పించాలని సూచించారు. వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మద్యనిషేధ హామీని గాలికొదిలేసిన జగన్

మొదటిపేజీ తరువాయి..

మాట తప్పిందని ధ్వజమెత్తారు. ఇంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చెప్పినవి చేయకపోగా తమ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీపై బురద జల్లుతోందని ఆగ్రహించారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యపై ఎలా దుష్ప్రచారం చేసి లబ్ధి పొందారో... డీఎస్సీ విషయంలోనూ దుష్ప్రచారంతో లబ్ధిపొందాలనుకున్నారని దుయ్యబట్టారు. డీఎస్సీ నిర్వహణపై ఆధారాలతో సహా జగన్ అండ్ కోకు కౌంటర్ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్‌తో గొడ్డలి పార్టీ నేతలు డిఫెన్సులో పడ్డారని చెప్పుకొచ్చారు. దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని విమర్శించారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్చలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపైనే వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డిలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీక్‌లు, విద్యావ్యవస్థలో తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదివి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను చేతపట్టుకుని కనిపించారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ విద్యాశాఖ మంత్రిగా ఆయన ఉండాలని కోరారు. అయితే తనకు రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆలోచన లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. యువకులే ఆ బాధ్యత చేపట్టాలన్నారు. రాజకీయవేత్తలు, ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. సీజేపీ నిరసనలకు ప్రభుత్వం అనుమతించడాన్ని ఆయన స్వాగతించారు. నిరసన తెలపడం తనకు ఇష్టం లేకున్నా న్యాయం కోసమే ఆ పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థలో మార్పు జరగాలని అన్నారు. కాగా, తదుపరి నిరసన ప్రదర్శనను జూన్ 23న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే ఆలోచనలో సీజేపీ ఉంది. ఈ కార్యక్రమంలో వందలాది మంది యువత పాల్గొని కాక్రోజ్ జనతాపార్టీకి మద్దతుగా నిలిచారు.

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

వాహనంలో బయలుదేరారు. అయితే, వాహనం జంగవాలా గ్రామ సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన మరో ట్రక్కును ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, బంధువుల మృతితో ప్రమాద స్థలం, ఆస్పత్రి ప్రాంగణంలో బాధితుల రోదనలు మిన్నంటాయి. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## దేవరకొండ పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాల బడిబాట కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మధ్యాహ్న భోజనం పుస్తకాలు అందిస్తూ నాణ్యమైన విద్య అందిస్తున్నామని దేవరకొండ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలుర) ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు అన్నారు.ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం దేవరకొండ పట్టణంలోని 4 వ, వార్డులో విద్యార్థులు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుటకు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. దేవరకొండ లో అడ్మిషన్స్ తీసుకోవాలని .. ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు హెప్సిబా మేడం,హేమ్లా, కే అంజయ్య,, నక్క కొండయ్య, చేరి పెల్లి కళ్యాణి, మాజీ వార్డు సభ్యులు ఉప్పల వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డులో కౌన్సిలర్ అంకూరి సుమలత రాజేష్ , పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను, ఉచితంగా పాఠ్యపుస్తకములు నోట్ బుక్స్ మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తారని ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు.



## అబీదబేగం ప్రధమ వర్ధంతి వృద్ధాశ్రమంలో అన్నదానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కీర్తిశేషులు అభీద బేగం గత సంవత్సరం మృతి చెందింది. ఆమె ప్రధమ వర్ధంతి పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో మధ్యాహ్నం ఒక పూట భోజనాన్ని కుటుంబ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా వారి బంధువులు మాట్లాడుతూ ఆమె జ్ఞాపకార్థం వృద్ధులకు భోజనాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ మేనేజర్ పగిడిమర్రి జానకి, రాధమ్మ ,తదితరులు ఉన్నారు.



## కన్నెబోయిన లింగయ్య మృతి బాధాకరం.

### కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**


మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన లింగయ్య మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బోల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మృతుని పార్థివ దేహం పై పూలమాలలు వేసి సంతాపం తెలిపి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీను, ఉద్యమకారుడు రఫీ , మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే జలీల్, మేకల గంగరాజు, మేకల వీరబాబు, వల్లెపు శ్రీను, గుండు శ్రీను, ఉదయ భాస్కర్, మండవ అనిల్, ఎండి మౌలానా, తిరుమలి, కొత్తపల్లి అజయ్. బడుగుల వెంకటేష్, గుంజ పెద వెంకన్న తదితరులు పాల్గొని నివాళులర్పించారు



## అదుపుతప్పిన ఆలుగడ్డల ఐచర్ వ్యాన్ బోల్తా.. పెను ప్రమాదం తృటిలో తప్పింది

**తాండూంనీలగిరివార్త:**

తాండూర్ మండల కేంద్రంలోని నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా శనివారం ఉదయం ఆలుగడ్డలతో వెళ్తున్న ఐచర్ వ్యాన్ అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఆగ్రా నుంచి సిద్ధిపేటకు వెళ్తున్న ఈ వ్యాన్ వేగంగా వస్తుండగా రోడ్డుపై నిలిచి ఉన్న లారీని ఢీకొట్టి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు.ప్రమాద సమయంలో వ్యాన్ పూర్తిగా రోడ్డుపై ఒరిగిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే ఈ ఘటనలో డ్రైవర్‌కు ఎలాంటి ని ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న తాండూర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



# 11వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ

**ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు**

**వార్డు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన కౌన్సిలర్ ఎస్.కె నవీద్**

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజాపాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వార్డు సభ కార్యక్రమం లో ప్రజల సమస్యలను దరఖాస్తుల రూపంలో స్వీకరించి ప్రభుత్వ ప్రణాళికలను వివరించడం జరిగిందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని 11వ వార్డులో వార్డు సభ కౌన్సిలర్ ఎస్.కె నవీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వర్షాకాలంలో ఇంకుడు గుంతల ద్వారా నీటి వనరులను మెరుగుపరచుకోవడం మొక్కలు నాటి వాటిని సంరక్షించడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తడి చెత్త పొడి చెత్త మునిసిపల్ ట్రాక్టర్ కు అందించాలని తద్వారా పురపాలక కువార్డు ప్రజలు సహకరించాలని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



వార్డు ఆఫీసర్ నజీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు , టిపిఓ వర్షిత, విద్యుత్ లైన్మెన్ సత్యనారాయణ, ఆర్పి హేమలత ,అంగన్వాడీ టీచర్ టీ. పద్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దస్తగిరి, వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ

**ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు**

**వార్డు సమస్యల పరిష్కారానికి కృషి**

**పలు సమస్యల వినతులను అందించిన ప్రజలు**

**వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి వార్డు కౌన్సిలర్ నేనావత్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదవ వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభ శనివారం బంజారా కాలనీలోని అంగన్వాడి కేంద్రం వద్ద జరిగింది. ఈ వార్డు సభకు ముఖ్య అతిథిగా దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు హాజరు కాగా ఐదో వార్డ్ కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్ సభ అధ్యక్షతన వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు వివిధ సమస్యలపై మాట్లాడి ప్రజా సంక్షేమ పథకాలపై దరఖాస్తులను అందించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాల మొక్కలు నాటడం ఇండ్లలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడంతోపాటు పరిసరాలను పరిశు



భ్రంగా ఉంచుకోవడం ద్వారానే తద్వారా రోగాలకు నివారణ జరుగుతుందని తెలిపారు. ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు 2026 అమలు వ్యర్థాల నిర్వహణ పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం మురుగు కలవల శుభ్రత వర్షాన్నిటి నిర్వహణ తదితరంశాలపై వార్డు అధికారి ఈ ఆనంద్ వివరించగా ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ దుర్గారెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోటే పురపాలక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు విద్యుత్తు లైన్మెన్ విజయ్ ,ఆర్ పి గాయత్రి, అంగన్వాడి టీచర్ సుశీల , కాలనీ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక''కలకోవ గ్రామసభకు హాజరైన డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి

**గ్రామ అభివృద్ధికి కృషి**

**గ్రామసమస్యల పరిష్కారమే ధ్యేయం**

**సర్పంచ్ మండవ వెంకటాద్రి**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జూన్ 06:**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు సర్పంచ్ మండవ వెంకటాద్రి అన్నారు, శనివారం మండలంలోని కలకోవ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ముగింపులో భాగంగా తన అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో మహాలక్ష్మి, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, పాల్గొని మాట్లాడారు గ్రామంలో త్రాగునీరు, డ్రైనేజీల పూడిక తీత, వర్షాకాలంలో ముందస్తు సన్నద్ధత, గ్రామశుభ్రత, చెత్త తొలగింపు, వీధిలైట్ల మరమ్మత్తులు, జల సంరక్షణ కొనసంరక్షణ ఘణ వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం వంటి అంశాలపై ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు, ఈకార్యక్రమంలో గ్రామ,ఉపసర్పంచ్ అమరగాని వీరభద్ర గౌడ్, పంచాయతీ కార్యదర్శి కిన్నెర వీరబాబు, మండలవ్యవసాయ అధికారి బుంగ,రాజు,మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, జిపిఓ గోపీనాథ్, లైన్మెన్ లచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు సురభి వెంకటనారాయణ, కొంపెల్లి లింగయ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తేజోరాం, ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయురాలుమల్లేశ్వరి,అంగన్వాడీ టీచర్ బుర్రి శైలజ, ఏఎన్ఎంనాగమణి,ఆశాకార్యకర్తలు,నాగమణి,మరియమ్మ, వార్డ్ సభ్యులు పాతకోట్ల రమణ, అమరగాని వీరబాబు,బొడ్డుపల్లి సావిత్రి, సిద్దుల వీరయ్య,తిప్పని నవ్య,మామిడి నాగేంద్రబాబు, చిర్రా వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందితదితరులు పాల్గొన్నారు...



# క్షయ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**80 మందికి ఎక్స్ రే ద్వారా క్షయ నిర్ధారణ పరీక్షలు**

**ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామసర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 06**



మునగాల:మండలపరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని నరసింహులగూడెం గ్రామం నందు ఆయుష్మాన్ ఆరోగ్య శివిర్ క్యాంపు నిర్వహించడం జరిగింది.. వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, ప్రారంభించి మాట్లాడుతూ,మనగ్రామంలో ఆరోగ్యశాఖ వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు..ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు, మరియు టీబీ నోడల్ పర్సన్ లింగం రామక్రిష్ణ గారు మాట్లాడుతూ,వారానికి నుంచి దగ్గు ఆయాసం కళ్ళే పడడం, చాతిలో నొప్పి బరువు తగ్గడం, ఆకలి మందగించడం . ఊపిరితిత్తుల ప్రాబ్లం ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలనీ తెలిపారు నిక్షయ్ శిబిర్ ప్రచారం అనేది 2030 వరకు భారత దేశాన్ని క్షయ రహిత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయడానికి నిర్వహించే కార్యక్రమమన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులు 6నెలల మందులు వాడితే నయం అవుతుంది. ఈ రోజు క్యాంప్ లో 80 మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు..కేంద్ర ప్రభుత్వం వారు పౌష్టిక ఆహారం కొరకు నెలకు 1000 చొప్పున అందిస్తుంది..ఈ కార్యక్రమం ద్వారా సామూహికంగా క్షయ నిర్ధారణ కొరకు స్ఫుటం పరీక్ష, ఎక్రే పరీక్ష, ద్వారా పరీక్ష నిర్వహించి రోగులను త్వరితంగా గుర్తించడం సకాలంలో వారికి మందులు అందించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ శిబిర్ కార్యక్రమం టీబీ ద్వారా సంభవించే మరణాలు తగ్గించడం, క్షయ సంరక్షణ కోసం చేసేఖర్చును సున్నాకు తగ్గించటం ముఖ్యలక్ష్యం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతారాములు,నర్సయ్య,మాజీ సర్పంచ్ కొండా రెడ్డి,జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, టిబి సూపర్వైజర్ సుభాషిణి, ఎస్.టీ. ఎల్.ఎస్. సైదులు,ఎం పద్మ,హెల్త్ అసిస్టెంట్ సైదులు ,ఆశా కార్యకర్తలు సుధారాణి, జ్యోతి రమణ,నాగమ్మ,లక్ష్మీ, విజయలక్ష్మి ,గ్రామపంచాయతీ సిబ్బంది నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుడిగా గాధంశెట్టి శ్రీనివాసరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 06**



మునగాల:తెలంగాణరాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీలో అసోసియేట్ కార్యవర్గసభ్యుడిగా సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన ఆర్యవైశ్య నాయకుడు గాధంశెట్టి శ్రీనివాసరావు, నియమితులయ్యారు. ఈమేరకు హైదరాబాద్ వాసవి భవన్ లో రాష్ట్రకమిటీ నియామకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ,ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.?ఈసందర్భంగా గాధంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈనియామకంలో పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మహాసభ సీనియర్ నాయకులు ఊరే లక్ష్మణ్, రాష్ట్ర రాజకీయకమిటీ వైస్ ఛైర్మెన్ ఓరుగంటి ప్రభాకర్, జిల్లామహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు,మాజి అధ్యక్షులు చల్లా రామమూర్తి, మాజి అధ్యక్షులు మాశెట్టి అనంతరములు,కోదాడ పట్టణ అధ్యక్షులు పైడిమరి నారాయణరావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతులను చేసేందుకు,మహాసభ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాల్లో వికలాంగులకు అవకాశం కల్పించి ఏపీ సీఎం చంద్రబాబు వికలాంగుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ నాయకుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ లేఖ రాసి విజ్ఞప్తి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 06**

మునగాల:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీ అయిన నాలుగు రాజ్యసభ స్థానాల్లో కనీసం రెండింటిని వికలాంగులకు కేటాయించి, వికలాంగుల పట్ల తమకు తమ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కోరారు. ఈ మేరకు ఆయన ఏపీ ముఖ్యమంత్రికి చంద్రబాబు ప్రత్యేక లేఖ రాసినట్లు. తెలిపారు శనివారం ?సూర్యాపేట జిల్లా,మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంలో జరిగిన సంఘం మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తీవ్ర వైకల్యం ఉన్న వారికి రూ. 15 వేలు, ఇతర వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఇవ్వడం మరియు 'ఇంద్రధనస్సు' పేరుతో ఏడు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పడాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కమిటీ పక్షాన ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు సీఎం చంద్రబాబు వికలాంగులకు సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ సాధికారత కల్పించడం అత్యంత అవసరమని గుర్తించాలని, అప్పుడే వికలాంగుల సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడిచినా చట్టసభల్లో వికలాంగులకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడం వల్లే వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని. వికలాంగులకు విద్యా, ఉద్యోగ రంగాల్లో మాదిరిగానే చట్టసభల్లో కూడా ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ ఉంటే వికలాంగులు సకలాంగులతో సమానంగా అభివృద్ధికి నోచుకుంటారని అందుకే వికలాంగుల సమస్యలను అసెంబ్లీ, పార్లమెంటు వేదికలపై సమర్థవంతంగా వినిపించాలంటే వికలాంగుల ప్రతినిధులే చట్టసభల్లో ఉండాలని విషయాన్ని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలో వికలాంగులకు అవకాశం కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు?, సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, రాష్ట్రనాయకులు కడియ నరేష్, జిల్లాఅధ్యక్షులు పసుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు



# మద్దిరాలలో నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తనిఖీలు

**మద్దిరాల నీలగిరి వార్త జూన్ 7**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలోజిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై వీరన్న ఆధ్వర్యంలో డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది శనివారం మద్దిరాల మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన గుర్తింపు లక్ష్యంగా నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో పట్టణ కేంద్రంలో హోటల్స్ టీ దుకాణాలు మెడికల్ దుకాణాలు షాపులు కూరగాయల దుకాణాలు మరియు బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు సోదాలు నిర్వహించారు ప్రస్తుత సమాజంలో గంజాయి లాంటి మాదకద్రవ్యం మన యువతని సమాజాన్ని పట్టిపీడిస్తుందని దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత మన అందరిపై ఉండాలని అన్నారు దీనిలో భాగంగానే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగిందని డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని సూచించారు ఎవరైనా గంజాయి ఉపయోగించేవారు ఉన్నా సరఫరా చేసేవారు ఉన్నా అలాంటి వారి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు



# మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు జన్మదినం

## కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేసిన 11 వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె నవీద్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు జన్మదినాన్ని పురస్కరించుకొని 11వ వార్డులో శనివారం జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె నవీద్ కేకు కోసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.కె నవీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా కొనసాగి పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారు సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. ఎన్నికలు జరిగిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కుడి భుజంగా కొనసాగుతున్న ఆయన మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చండూరులో పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

## ఏడుగురు అరెస్ట్

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి,జూన్ 6 :**

నల్గొండ జిల్లా చండూరులో స్థానికంగా ఓ లాడ్జిలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు శనివారం మెరుపు దాడి నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు.గట్టుప్పల్ ఎస్సై సంజీవరెడ్డి మీడియాకు తెలిపారు. చండూరు హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు మరియు సిబ్బందితో కలిసిచండూరు రాజశ్రీ హాల్ రూములలో తనిఖీ చేయగా ఒక రూమ్ నందు 1.బుషిపాక సుధాకర్, 2. జక్కలీ శ్రావణ్, 3. మొగుదాల ప్రవీణ్, 4. కా రింగు వెంకన్న, 5. బొమ్మగోని ప్రశాంత్, 6.సంగెపు సతీష్, 7. నలపరాజు మహేష్ లు పేకటాడుతూ ఉండగా వారిని పట్టుబడి చేసి వారి నుండి 8300/- రూపాయలు, 07 సెల్ ఫోన్లు, ఒక బైకు, కొన్ని పేక ముక్కలు స్వాధీనం చేసుకొనైనది. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చెప్పారు. పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాంటి సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో అసంపూర్తి స్కూల్ భవనాన్ని పరిశీలించిన పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి జూన్ 6:**

గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు నెలలుగా అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక పార్టీ నాయకులు, ప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు.పాఠశాల భవన నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయమై ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం పంచాయతీరాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) గిరిధర్ గట్టుప్పల్‌కు చేరుకుని అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఇప్పటివరకు జరిగిన పనులు, మిగిలి ఉన్న పనులు, పనులు నిలిచిపోవడానికి గల కారణాలపై వివరాలు సేకరించారు. అలాగే నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు.పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు రవీందర్ రావు, మండల విద్యాధికారి అమృతాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ నామని జగన్నాథం, దోర్నాల అంజయ్య, యూత్ లీడర్ దోర్నాల భరద్వాజ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.



# దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లను సన్మానించిన

## ఐదవ వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం వార్డులోని గ్రామసభ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నేనావాత్ శ్రీకన్య సేవ్య నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నేనావత్ శ్రీకన్య సేవ్య నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయన చేస్తున్న కృషి అభివృద్ధి ని పార్టీ యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. నిరంతరం దేవరకొండ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ మిశ్రమించని నాయకుడిగా పేరు ప్రఖ్యాతులుగాంచారని తెలిపారు .దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు కుడి భుజంగా పట్టణంలో వ్యవహరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో తన వంతుగా కృషి చేస్తున్నారని ఆయన భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల సమగ్రాభివృద్ధికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

గ్రామాల సమగ్రాభివృద్ధికే తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎస్సై అజయ్ కుమార్,గ్రిడ్ డిఇ అభినయ్,,ఏపీఓ శ్రీనివాసరావు గ్రిడ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లు అభిలాష్,సతీష్, , పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్,దున్న లింగయ్య,పోలేబోయిన విజయ నాగరాజు,నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, వైద్యశాల సూపర్డెంట్ విద్యాసాగర్, ఆర్ ఐ మల్సూర్,ఏఈఓ వెంకటరెడ్డి,బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, ఏ ఎల్ ఎం ఎల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,గ్రామ పెద్దలు పందిరి వెంకటరెడ్డి,ఎలక రామిరెడ్డి,పందిరి శ్రీనివాస్ రెడ్డి,షేక్ జలీల్,ఎలక సంజీవరెడ్డి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త లు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ కాలయాపన:

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**




రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కొత్తగా అర్హులైన వారికి రెండు లక్షల పెన్షన్లు ఇస్తామని, ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కార్డులు అందిస్తామని, అలాగే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు గొప్పగా ప్రకటించి, ఇప్పుడు ఆ హామీలను గాలికొదిలేశారని బిఆర్ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ తీవ్రంగా విమర్శించారు. నడిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చడం లేదన్నారు. ఆవిర్భావ దినోత్సవం నాడు కొత్త పెన్షన్లు, హెల్త్ కార్డులు, పాత ఫిక్షన్ దారులకు 2000 నుంచి 4000 చేస్తామని. వికలాంగులకు 4000 నుంచి 6000 చేస్తామని. ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడిన పాలకులు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తకుండా కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ప్రకటనలు నమ్మి, ఈ కొత్త పథకాల కోసం అర్హులైన పేద ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్కమ్ (ఆదాయం), క్యాస్ట్ (కుల) ధృవీకరణ పత్రాల కోసం వందలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని, పనులు మానుకుని ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు పేద ప్రజల జేబులు ఖాళీ అవుతున్నా, ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ, సమాధానం చెప్పలేక 'డైవర్షన్ పాలిటిక్స్' (ప్రజల దృష్టి మళ్లించే రాజకీయాలు) చేస్తోందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కాలయాపన పక్కనబెట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త పెన్షన్లు, ఆరోగ్య భద్రత కార్డులు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# ప్రకృతి మన జీవితంలో భాగం – దానిని కాపాడుకుందాం







## అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్

**కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి.రమేష్:**

పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, అకాల వర్షాలు, తీవ్రమైన వేడిగాలులు ప్రకృతి విధ్వంసానికి సంకేతాలని అరబిందో, అపిటోరియా ఫార్మా అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్ అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అపిటోరియా ఫార్మా వ యూనిట్ 2 లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఆయన మొక్కలు నాటి నీరు పోశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగానే కాకుండా సమయం కుదిరినప్పుడల్లా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. మొక్కలు మనకు ఆహారం, గాలి, నీరు మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. మొక్కలు మనకెంతో మేలు చేస్తాయన్నారు. మనం తినే ఆహారం, పీల్చే గాలి, మన ఆరోగ్యం, ఆనందం ,శ్రేయస్సు కోసం ప్రకృతిపై ఆధారపడి ఉంటామన్నారు. ప్రకృతి మన జీవనానికి ఎంతో అవసరం. మొక్కలు జంతువులు , ఇతర జీవులు పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలు. వాటిని రక్షించడం ద్వారా మనం పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను కాపాడుకోవచ్చు అన్నారు. పర్యావరణం మనిషి మనుగడకు ఎంతో అవసరం. మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కానీ మనం చేతులారా వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నామని నీరు, భూమి, గాలి అన్నీ కాలుష్యంగా మారి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు. ఈ కాలుష్య సమస్యల నుండి వాతావరణాన్ని కాపాడడం తన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ హెచ్ ఎస్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ తపస్ సహా,ఈ హెచ్ ఎస్జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, అపిటోరియా ఫార్మా యూనిట్ 2 జనరల్ మేనేజర్ వేల్పుల విజయ్ కుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ అన్ను లక్ష్మినారాయణ, మైంటెనెన్స్ డి జి ఎమ్ ఆకెళ్ళ రవికుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాదాలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుల సమక్షంలో ఘనంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆత్మీయుల సమక్షంలో ఆనందకరంగా ఆహ్లాద వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో బాగస్వాములై ప్రేమాభిమానాలు, ఆప్యాయతలతో కేక్ కట్ చేయించిన ప్రసాద్స్ ఫౌండేషన్ టీమ్ సభ్యులు లీలా ప్రసాద్, హనుమయ్య చౌదరి, నాయుడు, వెంకటరావు, చక్రపాణి,కొమ్మినేని రాంబాబు, రవి, రాజేంద్ర ప్రసాద్, బాషా, వినోద్ చౌదరి, ఎం.ఆర్.కె. చౌదరి, ప్రసాద్, వెంకటరావు, పెద్దబాబు, సింహాచలం, వి.వి.కె. వరుణ్, సత్యనారాయణ, చిన్నా, నాని (నరేష్), వీరేంద్ర, సాత్విక్, సాయి, రవి, గోపీ, రామకృష్ణ, యశ్వంత్, శ్రీధర్, తులసి, చరణ్, రాము, పవన్ రెడ్డి, బాలు, శేఖర్ నాయుడు లకు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మీ అందరి ప్రేమాభిమానాలు , ఆశీస్సులు మాకు ఎంతో విలువైనవి మా జీవితంలోని ఈ ప్రత్యేక రోజును మరింత ఆనందమయంగా, చిరస్మరణీయంగా మార్చిన మీ అందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.







# డీసీ గారు. డంపింగ్ యార్డ్ సమస్య కనిపిస్తుందా

**బిజెపి నాయకులు ఆకుల సతీష్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )**

**కుత్బుల్లాపూర్ :**

నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యను మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆకుల సతీష్ విమర్శించారు. జవహర్‌నగర్‌కు చెత్త తరలింపునకు ఏటా రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, రోజువారీ చెత్తను సకాలంలో తరలించకపోవడంతో చెత్త రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. డంపింగ్ యార్డ్ సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులు దుర్వాసన, కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గత ఐదేళ్లుగా ప్రజలతో కలిసి అనేకసార్లు ఆందోళనలు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలనీ, లేకపోతే శాస్త్రీయ విధానంలో చెత్త ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే 180 టన్నుల చెత్తను అదే రోజు తరలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ఆకుల సతీష్ కోరారు.



# ఘనంగా మర్రాపు సింహాచలం జన్మదిన వేడుకలు..

**పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, టీం సభ్యులు..**

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్ కి ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ సభ్యులు మర్రాపు సింహాచలం పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు బాషా, వెంకట్రావు,వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, సుదులగుంట ప్రసాద్,తులసి, శ్రీకాంత్, పెద్దబాబు, రవి, కమలాకర్ రెడ్డి, వరుణ్ , బాలు, గొపి, సాయి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నం గా నిలచింది.



# షాద్‌నగర్ దంపతులకు రాష్ట్ర స్థాయి పదవులు

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో షాద్‌నగర్‌కు చెందిన సరాపు రమేష్ కుమార్‌ను మీడియా కమిటీ చైర్మన్‌గా, శ్రీమతి సరాపు అనంతలక్ష్మిని రాష్ట్ర మహిళా విభాగ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక, రాజకీయ, వ్యాపార, పాత్రికేయ ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు దక్కడంతో ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి మరింత సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# భక్తికి తోడు.. బీరన్న దేవాలయ నిర్మాణానికి ఎలుక రామ్‌చందర్ చేయూత

**సిమెంట్ బస్తాలు, నగదు విరాళం అందజేత**

**దాతల సహకారంతో వేగంగా సాగుతున్న నిర్మాణ పనులు**

**బీరన్న పండుగలోపు ఆలయాన్ని భక్తులకు అంకితం చేయడమే లక్ష్యం**

**నీలగిరి వార్త** తాండూరు

తాండూరు మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న బీరన్న దేవుడి ఆలయానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలుక రామ్‌చందర్ చేయూతనందించారు. ఆలయ నిర్మాణ పనుల కోసం సిమెంట్ బస్తాలతో పాటు నగదు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేసి తన భక్తి భావాన్ని చాటుకున్నారు.గ్రామంలోని కురుమవాడ సమీపంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మితమవుతున్న ఈ ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రంగా నిలవనుంది. ఆలయ నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు కురుమ కులస్తులు, గ్రామ పెద్దలు, యువకులు కలిసి దాతల సహకారం కోరుతూ ముందుకు సాగుతున్నారు. భక్తులు, దాతల నుంచి వస్తున్న సహకారంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు.రానున్న బీరన్న పండుగ నాటికి ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రత్యేక పూజలతో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన ఎలుక రామ్‌చందర్‌కు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ధార్మిక, సామాజిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న సహకారం ఆదర్శప్రాయమని కొనియాడారు.



# రామప్రభు ఆధ్వర్యంలో ఆరో శనివారం అన్నదానం..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

అన్నదానం మహాదానం అనే స్ఫూర్తిమంతమైన అన్నదాన కార్యక్రమం ను అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఆరో శనివారం అన్నదానం ను నిర్వహించారు. వందలాది ప్రజల ఆకలి నీ తీర్చడం ఆనందంగా ఉందని అట్టేపల్లి పురుషోత్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, దయాకర్, తేజ, అజయ్, వినీత్, కరుణాకర్, శివయ్య, సతీష్, రాంచరణ్, రామబాణం, శోభారాణి, కల్పన, కవిత, జ్యోతి, అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ సబ్యులు మరియు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.




# రంగసాయిపల్లెలో గ్రామసభ:

**రామడుగు:నీలగిరి వార్త**

రామడుగు మండలం రంగసాయిపల్లె గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో శనివారం గౌరవ సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఇందులో భాగంగా వర్షాకాల సన్నద్ధత సురక్షిత త్రాగునీరు ఘన వ్యర్థాల నిర్వహణ జల సంరక్షణ వన సంరక్షణ మొక్కల పెంపకం–వన మహోత్సవం ఓటర్ల జాబితా సమగ్ర సవరణ వరద నీరు భద్రత గురించి అవగాహన కల్పించారు. వీటితోపాటు అంగన్వాడి బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సర్పంచ్ గుడ్ల శేఖర్ ఉప సర్పంచ్ యామ అరుణ్ భగత్ స్పెషల్ ఆఫీసర్ వెంకన్న (ఐసీడీస్) (సీడీపీఓ) నర్సింగరాణి పంచాయతీ కార్యదర్శి ఉమారాణి అంగన్వాడీ టీచర్లు సిఏ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 10న శ్రీ గండి పోశమ్మ అమ్మ వారి హుండీ లెక్కింపు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు : కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామం గోదావరి గట్టుపై ఉన్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం యొక్క ఆలయహుండీలు లెక్కింపు ఈనెల 10న బుధవారం ఉదయం గం 9:30 ని.లకు హుండి తెరిచి ఆదాయం లెక్కిస్తారు కావున ఆసక్తి గల భక్తులు గ్రామస్తులు లెక్కింపులో పాల్గొంటే విధిగా డ్రెస్ కోడ్ హుండీ ఓపెనింగ్ కౌంటింగ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసిందిగా దేవస్థాన కార్య నిర్వహణ అధికారిని సిహెచ్ వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# పిల్లల లోపాలను చిన్నవయసులోనే గుర్తించాలి

కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : పిల్లలే సంపదని ఉద్దేశంతో వారి ఎదుగుదల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఐసిడిఎస్ సిడిపిఓ కె నాగలక్ష్మి పిలుపునిచ్చారు.కొవ్వూరు మండలం రూరల్ పరిధిలో 63 మంది అంగనవాడి వర్కర్స్ కు శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమానికి సిడిపిఓ కె నాగలక్ష్మి అధ్యక్షతన వహించారు."ఏఐ ఎనేబుల్డ్ ఈసీడీ స్క్రీనింగ్ ఫర్ జీరో టు సిక్స్ ఇయర్స్ చిల్డ్రన్ (0-6 సంవత్సరాల పిల్లల ప్రాథమిక వికాస పరీక్షలు) అనే అంశంపై వర్కర్లకు సమగ్ర అవగాహన కల్పించారు.చిన్న వయసులోనే లోపాల గుర్తింపు - నివారణకార్యక్రమంలో సిడిపిఓ నాగలక్ష్మి మాట్లాడుతూ.. ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్‌లో భాగంగా పిల్లల పుట్టుక నుండి వారి ఎదుగుదల మైల్ స్టోన్స్ (వికాస దశలు) సరిగ్గా ఉన్నాయా లేదా అని గమనించడం చాలా ముఖ్యమన్నారు. ఏ వయసులో జరగాల్సిన శారీరక, మానసిక అభివృద్ధి ఆ వయసులో జరుగుతుందా లేదా అనే విషయాలను అంగన్వాడీ వర్కర్లు నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఐదు రకాల అభివృద్ధిలు: పిల్లల్లో ఉండే ఐదు రకాల వికాసాలు బాగున్నాయా లేదా ఏదైనా సమస్య ఉందా అనేది చిన్న వయసులోనే గుర్తిస్తే, దానిని సరిదిద్దడం సాధ్యమవుతుంది. స్క్రీనింగ్ ప్రాధాన్యత:లిఅంగన్వాడీకి వచ్చే 0-6 సంవత్సరాల పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, వారు ఏ విషయంలో వెనుకబడి ఉన్నారో గుర్తించాలి. అనంతరం వారి తల్లులకు తగిన సూచనలు చేస్తూ, అవసరమైన పిల్లలను మెడికల్ ఆఫీసర్‌కు రిఫర్ చేయడం ద్వారా భవిష్యత్తులో వచ్చే పెద్ద ప్రమాదాల నుండి కాపాడవచ్చు. గుర్తించిశారీరక మానసిక లోపాలు తగ్గించవచ్చని సిడిపిఓ నాగలక్ష్మి తెలిపారు.డాక్టర్ సందీప్ మాట్లాడుతూ పిల్లల్లో వైకల్యాన్ని గుర్తించే విధానం చిన్నవయసులోనే గుర్తించవచ్చని అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆదిలక్ష్మి వై భాగ్య కుమారి అంగన్వాడీ కార్యకర్తల పాల్గొన్నారు.




# తాళ్లపూడి శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు

కొవ్వూరు నీలగిరి ప్రతినిధి

తాళ్లపూడి:స్థానిక తాళ్లపూడి శాఖా గ్రంథాలయంలో గత కొన్ని రోజులుగా విద్యార్థులకు నిర్వహిస్తోన్న వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు శనివారం ఘనంగా ముగిశాయి. గ్రంథాలయ అధికారి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగింపు సమావేశానికి గౌరవ అధ్యక్షులు సి.హెచ్. ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కె. పాపారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 23 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయం ప్రాముఖ్యత, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు గ్రంథాలయ నిర్వహణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ ముగింపు వేడుకలో ఎం. సత్యనారాయణ పలువురు పాఠకులు (రీడర్స్), విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు



# మార్నింగ్ వాక్‌లో ప్రజల మధ్యకు సర్పంచ్

### అనారోగ్య బాధిత కుటుంబానికి బియ్యం, నగదు సాయం

### ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన -- ప్రభుత్వ పథకాలపై అవగాహన

### ప్లాస్టిక్ వినియోగం మానాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని పిలుపు

తాండూర్‌నీలగిరి

మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. గ్రామంలోని బోరం శంకర్ అనే నిరుపేద కుటుంబం అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ కుసునపల్లి లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నగదు సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంస్తులతో మాట్లాడి ఉచిత కరెంటు సహా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అందేలా పూర్తి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించి, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే బడి ఈడు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి, వార్డు సభ్యుడు గొర్లపల్లి భామేష్, కాంగ్రెస్ నాయకుడు మీసా శంకర్‌తో పాటు పోచంపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులంతా ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ పోర్టల్ ను వినియోగించుకోవాలి: ఏవో రుచిత

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ మరియు పోర్టల్‌ను మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాళ్లపూడి మండల వ్యవసాయాధికారిణి రుచిత పిలుపునిచ్చారు. ఈ యాప్ ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని ఆమె పేర్కొన్నారు.

మొబైల్‌లోనే అన్ని వివరాలు...

ఈ పోర్టల్‌లో రైతులు తమ ఆధార్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా సాగు చేసే పంటల వివరాలు, స్వీయ పంట నమోదు , ప్రభుత్వ పథకాలు, చీడపీడల నివారణకు నిపుణుల సలహాలు, సూచనలు, వాతావరణ సమాచారం మరియు పంటల కనీస మద్దతు ధర వంటి వివరాలన్నింటినీ తమ మొబైల్ ద్వారానే సులభంగా తెలుసుకోవచ్చని వివరించారు. ఈ యాప్‌పై గ్రామగ్రామాన రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ద్వారా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.పారదర్శకంగా ఎరువుల పంపిణీప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఏవో రుచిత స్పష్టం చేశారు. సిఫార్సు చేసిన మోతాదులోనే: రైతులు సాగు చేసే పంటల విస్తీర్ణాన్ని బట్టి, వాటికి సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులను రెండు లేదా మూడు దఫాలుగా ఈ ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా పారదర్శకంగా అందజేయడం జరుగుతుంది. దుర్వినియోగానికి అడ్డుకట్ట: వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా అరికట్టడానికి ఈ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు.గరైతులకు విజ్ఞప్తి: "మండలంలో ఎరువుల సరఫరా సమృద్ధిగా ఉంది. కాబట్టి రైతులు ఎరువుల కొరకు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ముందస్తు కొనుగోళ్ల కోసం ఎరువుల దుకాణాల చుట్టూ తిరగవద్దు." ఏవో రుచిత తెలిపారు

# కొవ్వూరులో బిజెపి పదాధికారుల సమావేశం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి



కొవ్వూరు : కొవ్వూరు పట్టణ భారతీయ జనతా పార్టీ (బిజెపి) పదాధికారుల సమావేశం కొవ్వూరు పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ అధ్యక్షులు చెరుకూరి సాయి రామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర పార్టీ జోనల్ ఇంఛార్జ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న హాజరయ్యారు.

ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ జాతీయ, రాష్ట్ర శాఖలు నిర్దేశించే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరంతరం ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న "జనతా వారధి" కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆయన క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు.బిజెపి జోనల్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 12 సంవత్సరాల సుపరిపాలన, సాధించిన చారిత్రాత్మక విజయాలను, అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు శ్రమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లాఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు, పిల్లలమర్రి మురళీకృష్ణ, తాడిమళ్ళ విజయవాణి, మడిచర్ల రామచంద్రరావు, తురగా విజయ్ భాస్కర్, పాలింకి గంగాధర్, కొండపల్లి రత్న సాయి, రాయపాటి వెంకట లక్ష్మీ, బెనుగు రమేశ్, పద్మతో పాటు పలువురు పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి - నిరుపేదల వైద్య చికిత్సకి ఆర్థిక భరోసా

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొవ్వూరు మండలం లో వాడపల్లి మద్దూరు గ్రామాలకు చెందిన 5 గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనింది నుండి మంజూరైన రు 2,10,528-/ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు భారమైన పేదవారికి కొండంత భరోసాగా, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ ఎంపీపీ కాకర్ల నారాయుడు మద్దూరు సొసైటీ అధ్యక్షులు నాయుడు వీర్రాజు బిజెపి మండల అధ్యక్షురాలు దేగల సునీత కాకర్ల బ్రహ్మాజీ కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రజల వద్దే సమస్యల పరిష్కారం కోసమే "ప్రజాదర్భార్" మంత్రి సీతక్క...

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 6, నీలగిరి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి వద్దకే వెళ్లి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం భూపాలపల్లి మండలం గుర్రం పేట గ్రాల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఐటిడిఏ పి.ఓ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు 70 గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో సమీక్షించి నాలుగు రోజులలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్న మంత్రి తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఇప్పటికే లక్షకు పైగా పెన్షన్లు అందించామని, రాబోయే రోజుల్లో మరో రెండు నుండి మూడు లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గత రెండేళ్లలో మహిళా సంఘాలకు రూ.61 వేల కోట్ల రుణాలు అందించామని, ప్రస్తుతం రూ.10 లక్షల వరకు సందర్భంగా హైదరాబాదసంబంధించిఉండేదని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా సులభంగా రుణాలు అందు తెలి పారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండి మరణించిన మహిళల కుటుం బాలకు రూ.5 ి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతులు పండించిన ధాన్యాన్ని ఒకటి రెండు రోజులు ఆలస్యం అయిన పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. మహ్వాటు చేపడుతున్నామని, మేడారం జాతర సందర్భంగా రూ.6 కోట్ల వ్యయంతో మహిళా సంఘాలకు వ్యాపారాలు ఏర్పాటు చేయగా వారు రూ.3 కోట్ల లాభాలు ఆర్జించారని వెల్లడించారు. మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రుణ సదుపాయాలు అందిస్తోందన్నారు.రామ్ నాయక్ తండా పేరు మార్పు అంశంపై గ్రామసభ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పఉండకూడదు" అనేది ముఖ్యవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రైతులు, పేదలు, కార్మికులు, కర్షకుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. జీ వసతుల కల్పన, అభివృద్ధి పనుల అమలుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో వార్డు, గ్రామ సభలు నిర్వహించి గ్రామాల్లోని సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తు న్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని అన్నారు.ఓటరతరాలు లేదా సూచనలు ఉంటే ప్రజలు తెలియజేయవచ్చని, వాటిని పరిశీలించిన అనంతరం అక్టోబర్ నెలలో తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు.99 రోజుల ప్రణాళిక కార్యక్రమం జూన్ 12వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను అర్హులందరికీ అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీవో హరికృష్ణ పలు శాఖల జిల్లా అధికారులు, స్థానిక తహసిల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో తరుణ్ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సనాతన హిందూ ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో

# చెస్ క్రీడ పోటీలు

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్.

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి**

సనాతన హిందూ ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో 50 రోజుల పాటు విజయవంతంగా చెస్ క్రీడా శిక్షణ తరగతులు చేపట్టారు. చెస్ క్రీడా కోచ్ కొప్పర్తి శివయ్య పర్యవేక్షణలో చెస్ తరగతులను రెండు విడతలలో నిర్వహించారు. చెస్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు, చిన్నారులకు శనివారం రోజున ముఖ్యఅతిథి 49 వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ బహుమతుల ప్రధానం చేశారు. చెస్ క్రీడల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులు కె.అవిష ( మొదటి), ఎన్ సాయి (రెండవ) , కార్తికేయ మూడో బహుమతి ని కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రధానంగా వేసవి సెలవుల్లో పిల్లలను ప్రోత్సహించడానికి చెస్ క్రీడ పోటీలను, కూచిపూడి, భరతనాట్యం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని సనాతన హిందూ ధర్మా సేవా సమితి బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ధర్మ సేవా సమితి నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు





# ప్రజల కోసం నిర్వహించే కార్యక్రమాలు కమ్యూనిస్టులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### దోపిడీ వర్గం ఉన్నంత కాలం కమ్యూనిస్టుల పోరాటాలు ఉంటాయి.

### జనగాం మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్. రాజారెడ్డి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిరంతరం ప్రజా సమస్యలపై నిర్వహించే పోరాటాలను ప్రజల వద్దకు తీసుక వెళ్లాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని, దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటారని జనగాం మాజీ ఎమ్మెల్యే,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ. హెచ్ రాజారెడ్డి అన్నారు.వేములవాడలోని మహానందీశ్వర బంకెట్ హాలులో సిపిఐ రాజకీయ శిక్షణా శిబిరం రెండవ రోజు కూడా జరిగింది. ఈ శిబిరాలకు ప్రిన్సిపల్స్ గా సిపిఐ జగిత్యాల కార్యదర్శి చెన్న విశ్వనాథం,పెద్దపల్లి జిల్లా సహాయ కార్యదర్శి గోషిక మోహన్ వ్యవహరించారు. రెండవ రోజు రాజకీయ శిక్షణా శిబిరం లో పార్టీ కార్యక్రమం అనే అంశంపై మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సీ. హెచ్ రాజా రెడ్డి, కులం,వర్గం,వర్గ పోరాటాలు - సామాజిక న్యాయం అనే అంశంపై యూసఫ్ ,భారత స్వాతంత్ర్యోద్యమం - సిపిఐ పాత్ర అనే అంశంపై జమ్ముల జితేందర్ రెడ్డి, మతం,మతోన్మాదం - లౌకికవాదం - కేంద్రంలో అమలవుతున్న హిందూత్వ ఎజెండా అనే అంశంపై ఉమా మహేష్ క్లాస్ లు బోధించారు. ఈ సందర్భంగా రాజా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎన్ డి ఏ కూటమిలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, అమెరికా ఇరాన్ దేశాలు ఇరాక్ పై బాంబుల దాడులు నిర్వహిస్తున్నప్పటికీ భారతదేశంలో గ్యాస్ పెట్రోలు డీజిల్ కు ఎలాంటి కొరత ఏర్పడిందని బిజెపి నేతలు ప్రగల్భాలు పలికారని,ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల దృష్టిని మరల్చారని, ఎన్నికలు ముగియగానే దేశ ప్రజలపై పెను భారం మోపి విధంగా గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెంచిందని,ఇటీవల కాలంలో పెట్రోల్ డీజిల్ ధరలు మూడు సార్లు పెంచి సామాన్యులపై బారం వేసిందని అన్నారు. దేశంలో పెట్టుబడిదారుల ఆగడాలు రోజుకు పెరిగిపోతున్నాయని, కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలం చెందుతున్నారని, ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి పరిపాలన కొనసాగిస్తున్నారని, పాలకుల విధానాలపై, ప్రజల సమస్యల పరిష్కారం కోసమై కమ్యూనిస్టులు నిరంతరం ఉద్యమాలు నిర్వహించాలని, అనునిత్యం సైతాంతిక రాజకీయ అవగాహన చేసుకుని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలకు సిద్ధం కావడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని






రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల కార్యదర్శిలు పంజాల శ్రీనివాస్, తాండ్ర సదానందం, మంద సుదర్శన్, చెన్న విశ్వనాథం, వేములవాడ నియోజకవర్గ కన్వీనర్ కదారి రాములు తో పాటు ఆయా జిల్లాల కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## పోరుమల్ల గ్రామములో సామూహిక సీమంతాలు, టిహెచ్ఆర్ పంపిణి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు మేడిపల్లి మండలం మరియు సెక్టారు లోని పోరుమల్ల గ్రామములో సర్పంచ్ గుయ్య అంజయ్య అధ్యక్షతన సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో లబ్ధిదారులకు టిహెచ్ఆర్ పంపిణీ సామూహిక సీమంతాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అందించే సేవలు పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు ఇంచార్జి సిడిపిఓగా చేసిన మమత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో అందించే బాలామృతం చాలా విలువైనది అది పూర్వకాలంలో దేవతలు వాడిన అమృతంతో సమానమని అన్నారు. కావున దానిని దుర్వినియోగం చేయరాదు అని తెలిపారు ఆటపాటలతో విద్య అంగన్వాడిలో స్వేచ్ఛాయుతంగా జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుయ్య అంజయ్య మరియు సిడిపిఓ జయప్రద ఇన్చార్జి సిడిపిఓ మమత సూపర్వైజర్స్ షైనీ మాధ్యూ, భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్లు శంకరమ్మ, విజయ, శ్రీలత, రాధ, రవళి, ఆయమ్మ ,తల్లులు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు





## ఎల్లాపు సంక్షేమ సంఘం జిల్లా ఆధ్వర్యంలో

### పదవ తరగతి ఇంటర్ 9 మంది ఎల్లాపు విద్యార్థులను సన్మానించి మెమొంటోలు అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లాపు సంక్షేమ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం సంక్షేమ భవన్ వేములవాడ లో అధ్యక్షులు తూము లక్ష్మీ కాంతారావు అధ్యక్షతన నిర్వహించబడింది.
ఈ కార్యక్రమములో 2025-26 విద్యా సంవత్సరములో 10 వ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం ఉత్తీర్ణులైన 9 మంది ఎల్లాపు విద్యార్థులను సన్మానించి మెమొంటోలు అందచేశారు. సభాకార్యక్రమ నిర్వహణ కొరకు ఆర్థిక సహకారం చేసిన నలుగురు సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు మాట్లాడుచు సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ప్రధాన కార్యదర్శి గడప రఘుపతిరావు మాట్లాడుచు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని క్రమశిక్షణ దేశభక్తి,పెద్దలంటే గౌరవం కలిగి ఉండాలని, దురలవాట్లకు బానిసలు కాకుండా మంచి స్థాయికి ఎదగాలని కోరారు ఎల్లాపు సంక్షేమ సంఘం స్వంత భవన నిర్మాణం కొరకు కమిటీ కన్వీనర్ శ్రీ తూము మధు కౌన్సిలర్ గారికి డాక్యుమెంట్ అందించడం జరిగింది.ఒక ఏడాది లోపు స్వంత భవనంలోకి వెళ్ళేలా కృషిచేస్తానని కన్వీనర్ తూము మధు తెలిపాడు.ఈ కార్యక్రమములో కోశాధికారి తూము రమేష్,ఉపాధ్యక్షులు గడప లక్ష్మణ్ రావు,తుల శ్రీనివాస రావు,తుల విజయ రంగారావు సలహా దారులు గడప లక్ష్మణ్ రావు,కర్ణవత్తుల మధుసూదన రావు,కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మహిళలు కులబంధువులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు స్వీయ రక్షణ అలవరచుకోవాలి

### - మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు

### - - కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టుల ప్రదానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని విద్యార్థులు చదువుతో పాటు స్వీయ రక్షణ అలవర్చుకోవాలని వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ పుల్కం రాజు అన్నారు. పట్టణంలోని శనివారం మహా లింగేశ్వర గార్డెన్‌లో శనివారం ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో చీఫ్ ఎగ్జామినర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వేసవి శిక్షణ పూర్తి చేసుకుని తదుపరి స్థాయికి అర్హత సాధించిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో శారీరక దృఢత్వం, స్వీయ రక్షణ నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమన్నారు. తదుపరి బెల్ట్ స్థాయికి చేరుకున్న విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబర్చి వేములవాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవధూత రజినీకాంత్, కో-ఆప్షన్ సభ్యుడు పీర్ మహమ్మద్, సిపిఐ పార్టీ నాయకులు గుంటి వేణు, కరాటే శిక్షకులు లోలోపు రాజు, దండుగుల శంకర్, పి.భాస్కర్, బి.శ్యామ్‌కుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.









# పట్టుదల,క్రమశిక్షణ కలిగి ఉంటే ఉన్నత శిఖరాలను సులభంగా అధిగమించవచ్చు

### టెన్త్,ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పిల్లలకు జిల్లా ఎస్పీ ప్రశంసలు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారుల,సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 40 మంది పోలీసు సిబ్బంది పిల్లలు,వారి తల్లిదండ్రులు హాజరుకగా విద్యార్థుల కృషి పట్టుదల క్రమశిక్షణను ప్రశంసించి భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... తన చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని, తన తల్లిదండ్రులు ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేవని నిరాశ చెందకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. అలాగే పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. పోలీస్ శాఖలో అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తూ తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించాలని పిల్లలకు సూచించారు.జీవితంలో ఎల్లప్పుడూ పాఠాలను నేర్చుకుంటూనే ఉండాలని,ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకొవలని , దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులకు ఎస్పీ మెమొంటోలతో పాటుగా బహుమతులు అందజేశారు. తల్లీదండ్రుల కష్టాన్ని,భవిష్యత్తులో విద్యార్థులు సాధించాలనుకుంటున్న లక్ష్యాలను వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకుగాను ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, పోలీస్ అధికారులు పిల్లలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 6:**

నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి అన్ని జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నీట్ పరీక్ష నిర్వహణ, ప్రభుత్వ పాఠశాల పున:ప్రారంభంకు యూనిఫామ్స్ తయారీ, వరి కొనుగోలు ప్రక్రియ, జూన్ 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం, ధాన్యం కొనుగోలు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లోని అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని సూచించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఈఓ చైతన్యజైనీ, డిఎంహెచ్ఓ రామారావు, ఆర్టీసీ డీఎం, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జూన్ 8న ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 6:**

జూన్ 8న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు సోమవారం నిర్వహించు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొననున్నందున జూన్ 8న నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.


# జాతీయ సమైక్యత శిబిరానికి ఆర్ట్స్ కళాశాల విద్యార్థి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మే 15 నుండి 25 వరకు నిర్వహించిన ప్రత్యేక జాతీయ సమైక్యత శిబిరంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్ శివకుమార్ పాల్గొని ఉత్తమ క్యాడెట్‌గా ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం తన ఛాంబర్‌లో శివకుమార్‌ను అభినందించిన ప్రిన్సిపల్ మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్యాడెట్ల మధ్య ప్రతిభ కనబర్చి ఉత్తమ క్యాడెట్‌గా గుర్తింపు పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత విస్తరించేందుకు శివకుమార్ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనలను పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి.





## జిల్లా కలెక్టర్, జిడబ్లుఎంసి ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. శనివారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలను మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడంతో పాటు మరణించిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన, ద్వంద్వ నమోదు కలిగిన మరియు అనర్హులైన పేర్లను జాబితాల నుంచి తొలగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించే ఇంటింటి ధృవీకరణ ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీ ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్షేత్రస్థాయిలో జరిగే పరిశీలనలో అర్హులైన ఓటర్ల నమోదు, ద్వంద్వ నమోదుల గుర్తింపు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాల నిర్ధారణలో సహకరించాలని కోరారు. ఎన్నికల చట్టం ప్రకారం ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో, ఒకే ఓటరు నమోదు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో అర్హులైన వారి పేర్లు మిస్ కాకుండా, అనర్హుల పేర్లు కొనసాగకుండా రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లు తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకదానికి సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని స్వీయ ధృవీకరణ (సెల్ఫ్ అటెస్టేషన్)తో సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిబంధనలు, విధానాలు, కాలపట్టిక, కార్యాచరణ అంశాలపై సమావేశంలో సమగ్ర అవగాహన కల్పించారు. అనుమానాలు, సందేహాలు తలెత్తిన సందర్భంలో తహసీల్దార్లు, సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. త్వరలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు మహ్మద్ ఇక్బాల్, శ్రీకాంత్, డిటి సుభాన్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోతన--హంటర్ రోడ్ మార్గం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని పోతన సర్కిల్ నుంచి హంటర్ రోడ్ సర్కిల్ వరకు ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న రహదారి నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.
సోమవారం సంబంధిత ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్, మణిద్వీపం గార్డెన్ వద్ద కల్వర్టుల నిర్మాణం, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పూర్తైన నేపథ్యంలో మిగిలిన డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా ముగించాలని సూచించారు. అనంతరం పోతన ఎక్స్‌రోడ్ నుంచి హంటర్ రోడ్ ఎక్స్‌రోడ్ వరకు సుమారు 1.6 కిలోమీటర్ల మేర చేపట్టనున్న రహదారి నిర్మాణంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ నిర్దేశిత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఆర్అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, డీఈ దేవిక చౌహాన్, ఏఈలు హరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్డీఏ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుంది.

## -మరోసారి మోడీ ప్రధాని అవుతారు.

## -సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఎన్డీఏ ప్రభుత్వం మార్గదర్శకంగా పనిచేస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శనివారం వాగ్దేవి కళాశాలలో మీట్ ద ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం పోగానే ఆస్తి పోయినట్లు కొందరు బాధపడుతున్నారని అన్నారు. కేటీఆర్ 2007లో రాజకీయంలో వచ్చారని ఇలాంటి వాళ్లు భూమిపుత్రులా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని రఘునందన్ రావు అన్నారు. వడ్లు కిషన్ రెడ్డి ఇంటి ముందు పోస్తామని అనడం ఎంతవరకు సమంజసంమన్నారు. యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు 2004 నుంచి 2014 వరకు 4590 లక్షల మెట్రిక్ టన్నులు దాన్యం కొన్నదని దీనికి 4.44 లక్షల కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. అదే ఎన్ డి ఏ ప్రభుత్వంలో 2014 నుంచి 2025 వరకు 7608 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నట్టు తెలిపారు. దీనికి 14.16 లక్షల కోట్ల డబ్బులు చెల్లించినట్లు రఘునందన్ రావు తెలిపారు. ప్రస్తుతం ప్రతి గింజ కొంటాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొని తీరాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీని గద్దె దిగమనడం సమంజసం కాదన్నారు. వరి ధాన్యానికి 1310 రూపాయల నుంచి 2300 వరకు ఎంఎస్పీ చేసింది ఎన్డీఏ ప్రభుత్వం అని అన్నారు. వన్ రేషన్ వన్ నేషన్ తీసుకొచ్చింది కూడా ఎన్ డి ఏ ప్రభుత్వమని గుర్తు చేశారు. ఈ పథకం 2030 వరకు కొనసాగుతుందని తెలిపారు. 80 కోట్ల మందికి ఆహార భద్రత కలిగిస్తున్న ప్రభుత్వం ఎన్ డి ఏ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్కడి నుంచైనా పోటీ చేయొచ్చని ప్రజాస్వామ్య బద్దంగా ఆయనకు ఆ హక్కు ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బిజెపి అధికార ప్రతినిధి రాని రుద్రమదేవి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రత్నం సతీష్ షా , ఎరుకల రఘునారెడ్డి, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న వడ్డేపల్లి చెరువు అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్‌లో ఉన్న దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువును జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమృత్ పథకం కింద చేపడుతున్న చెరువు అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. చెరువు కట్ట (బండ్) బలోపేతం, విస్తరణ, పనులతో పాటు జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెరువుకు సంబంధించిన అన్ని పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బండ్ వెడల్పు, బలోపేత పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా వినాయక నిమజ్జనాల సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించేందుకు చెరువు పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్, బల్దియా ఈఈ సంతోష్ బాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈ ముజమ్మిల్, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్- 2026" శిక్షణా కార్యక్రమం.

వాగ్దేవి కాలేజ్ బోల్లికుంటలో అత్యంత ఉత్సాహభరిత.

-మొదటిరోజు ప్రశిక్షణ శిబిరంలో ఏడు కాలంశాలు నిర్వహించారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రశిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరై బిజెపి జెండా ఆవిష్కరించి, అనంతరం దేశ సేవలో బీజేపీ చేసిన పోరాటాలు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పార్టీ పాత్ర, ప్రజా చైతన్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక ఫోటో ప్రదర్శనను వారు సందర్శించారు. అలాగే చందుపట్ల జంగారెడ్డి సభ వేదిక ప్రాంగణాన్ని ప్రారంభించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన మొదటి కాలాంశంలో రఘునందన్ రావు పాల్గొని ప్రశిక్షణ నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అధ్యక్షతన అధ్యక్షతన నిర్వహించిన రెండవ కాలంశానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రస్తుత రాష్ట్ర రాజకీయాలపై కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. రైతాంగ సంక్షేమం, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రస్తుత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇటీవల కాలంలో బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు తనపై, పార్టీపై కుట్రపూరిత అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ఇలాంటి చౌకబారు విమర్శలకు కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా ప్రజాక్షేత్రంలోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతిని రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజల్లో విశ్వాసాన్ని నింపాలని సూచించారు. తదుపరి వివిధ కాలాంశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి, రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవి, జిల్లా ప్రబారి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, ఈ శిక్షణ తరగతుల్లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధీ వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, మంజులారెడ్డి, కంభంపాటి పుల్లారావు పాల్గొన్నారు.










## వరంగల్ వాసవి క్లబ్‌ను సందర్శించిన.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్యప్రకాష్ రావు

## అట్టహాసంగా సాగిన సేవా కార్యక్రమాలు.






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వాసవియన్ సౌభాగ్య సేవ సంకల్ప ఖజ+ఖీ సిద్ధ వెంకట సూర్యప్రకాష్ రావు నేడు వరంగల్ వాసవి క్లబ్‌ను సౌజన్య పూర్వకంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం నుండి అనేక రకాల భారీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 8:30 గంటలకు వాసవి మాత దేవాలయం వేంకటేశ్వర స్వామి దేవాలయాల సందర్శనతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం పలు చోట్ల క్లబ్ సభ్యులు ఉదారంగా విరాళాలు, వస్తువులను పంపిణీ చేశారు. నిర్వహించిన ముఖ్యమైన సేవా కార్యక్రమాలు: దేవాలయాలకు విరాళాలు భద్రకాళి దేవాలయానికి 1 అల్మారా, లక్ష్మీ దేవి ఆలయానికి 6 అల్మారాలు, అలాగే వాసవి భవన ప్రాంగణంలో ఒక హుండీ మరియు మరొక అల్మారాను బహుకరించారు. వృద్ధాశ్రమానికి సాయం స్వయంకృషి వృద్ధాశ్రమానికి ఒక వాటర్ డిస్పెన్సర్‌ను అందజేశారు. ఆసుపత్రికి చేర్లు: రీజినల్ కంటి ఆసుపత్రి కొరకు 50 ప్లాస్టిక్ కుర్చీలను విరాళంగా ఇచ్చారు. ప్రతిభా పురస్కారాలు: 10వ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షల్లో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. రక్షక భటుల సత్కారం: దేశానికి సేవ చేసిన 5 గురు విశ్రాంత సైనికులను ప్రత్యేకంగా సన్మానించారు. చేయూత పేద ప్రజలకు పెన్షన్ల పంపిణీ మరియు నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. వీటితో పాటు సమాజ శ్రేయస్సు కోసం మరెన్నో సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్యప్రకాష్ రావు తో పాటు వరంగల్ వాసవి క్లబ్ ప్రతినిధులు, సభ్యులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో " పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్- 2026" శిక్షణా కార్యక్రమం పాల్గొన్న.

### రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ.





**రంగల్ బ్యూరో నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా వాగ్దేవి కాలేజ్ బొల్లికుంటలో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్– 2026" ప్రశిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరయ్యారు. అనంతరం దేశ సేవలో బీజేపీ చేసిన పోరాటాలు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పార్టీ పాత్ర, ప్రజా చైతన్య కార్యక్రమాలకు సంబంధించిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను వారు సందర్శించారు. అనంతరం చందుపట్ల జంగారెడ్డి సభ వేదిక ప్రాంగణాన్ని ప్రారంభించారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవి బిజెపి పార్టీ జెండా ఎగరవేశారు. ఈ శిక్షణ తరగతుల్లో బిజెపి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్ , బన్న ప్రభాకర్ , గోగుల రాణా ప్రతాప్ రెడ్డి , కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి , రాష్ట్ర మహిళా మోర ఉపాధ్యక్షురాలు మంజులారెడ్డి , కంభంపాటి పుల్లారావు తదితర బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్లదే కీలక పాత్ర.






### ప్రతి దీూూ పార్టీకి సైనికుడిలా పనిచేయాలి.

### బీజేపీ కుట్రలను ప్రజాస్వామ్యబద్ధంగా తిప్పికొట్టాలి.

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఎన్నికల్లో విజయం కేవలం ప్రచారంతో సాధ్యపడదని, బలమైన ఓటర్ల జాబితా నిర్మాణంతోనే విజయానికి పునాది పడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి దీూూ పార్టీకి సైనికుడిలా పనిచేస్తూ ప్రతి ఓటును కాపాడాలని ఎంపీ పిలుపునిచ్చారు. రఘునాథ్‌పల్లి మండలం, నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో, శాసనసభ్యులు కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బూత్ స్థాయి నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ దేశంలో ఓటర్ల జాబితాలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించే ధోరణి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. ముఖ్యంగా బీజేపీ ఓటర్ల జాబితాల విషయంలో అనుసరిస్తున్న విధానం ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు. ప్రజల మద్దతుతో గెలవలేని పరిస్థితుల్లో ఓటర్ల జాబితాల్లో మార్పుల ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. "ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. అది ఎలాంటి కారణాలతోనూ కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ఓటు చోరీ ప్రయత్నాలపై అప్రమత్తంగా ఉండాలి. ప్రతి బూత్ అధ్యక్షుడు, ప్రతి దీూూ, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓటు హక్కు పరిరక్షణ కోసం క్షేత్రస్థాయిలో యోధుడిలా పనిచేయాలి" అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ జరుగుతున్న ప్రతి దశలోనూ అప్రమత్తత అవసరమని ఎంపీ సూచించారు. ఇప్పటివరకు ఓటు వేసిన వారికీ కూడా భవిష్యత్తులో జాబితాలో పేరు లేకపోయే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పుల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ కోరారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి బూత్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించే బాధ్యత కూడా బూత్ ఏజెంట్లపై ఉందని తెలిపారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉండాలని, ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికేనని ఎంపీ పేర్కొన్నారు. "ఓటర్ల జాబితానే ఎన్నికల విజయానికి తొలి అడుగు. బూత్ బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుంది. బీజేపీ కుట్రలను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం" అని డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య రూపొందించిన 'బూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్' ను ఆవిష్కరించి దీూూలు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనివాస్, బూత్ లెవల్ ఏజెంట్స్ ట్రైనర్ పి. రాజశేఖరరెడ్డి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపాలిటీ ఛైర్మన్ తాటికొండ వినయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, అలాగే జనగామ, హనుమకొండ జిల్లాల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పీఏసీఎస్ ఛైర్మన్లు, దేవస్థాన కమిటీ ఛైర్మన్లు, బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వేములవాడ రూరల్ మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రూరల్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్ రూరల్ మండలంలో 13 సెంటర్లు ఉండగా చెక్కపల్లి వెంకటాంపల్లి 2 సెంటర్లు పూర్తిగా అయిపోయినాయి అదేవిధంగా మరో ఎనిమిది సెంటర్లు రెండు రోజులలో పూర్తి కాబోతున్నాయి ఇందుకుగాను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అహర్నిశలు కష్టపడుతూ రైస్ మిల్లు ఓనర్లను లారీ ఓనర్ లను హమాలీ కూలీలను ప్రతిరోజు వాకప్ చేస్తూ రైస్ మిల్లులో పర్యటిస్తూ అధికారులను ఎప్పటికప్పుడు పుదమయిస్తూ రైతులు పండించిన ధాన్యానికి అమ్ముకోవడానికి ఇబ్బందులు పడవద్దని రైతుల పట్ల ప్రేమతో గత సంవత్సరం కన్నా ఈసారీ ముందే కొనుగోలు కేంద్రాలు పూర్తి అవడం చాలా సంతోషాన్ని రైతులు వ్యక్తం చేస్తూ ఎన్నో విధాలుగా కృషి చేస్తున్నారు రైతుల పక్షాన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అచ్చునపల్లి సర్పంచ్ శంకర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్ ఉప సర్పంచ్ వెలిశాల మల్లేశం మాజీ సర్పంచ్ దానే కొమురయ్య. వెంకటేష్. రాజ మల్లయ్య. రైతులు తదితరులు పాల్గొన్నారు





# రుద్రవరం గ్రామం లో జరిగిన ప్రజాపాలన 99 రోజుల గ్రామ సభ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రుద్రవరం సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి పాలకవర్గం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామం లో జరిగిన ప్రజాపాలన 99 రోజుల గ్రామ సభ కార్యక్రమం లో, పరిశుద్ధం, తడిచేత్త, పొడిచేత్త, మహిళలా భద్రత పైన, ఇందిరమ్మ ఇండ్ల పైన, తప్పిపోయిన కుటుంబాల పైన, తహసిల్దార్ ఎంపీడీవో ఎంపీఓ హోసింగ్ డిపార్ట్మెంట్ , డిఇ ఏఈ,పోలీస్ శాఖఅధికారులు, విద్యాశాఖ ఎంఈఓ అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్స్, మహిళా సంగం ఏపి ఓ సీఈఓ హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ వివిధ అంశాలపైన చర్చించటం జరిగింది అలాగే రుద్రవరం గ్రామనికి రెండవ రేషన్ షాప్ మంజూరి చేయాలని తహసిల్దార్ కి వినతిపత్రం సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి ఉప సర్పంచ్ బేజుగాం మహేష్,సెక్రటరీ మమత ,వార్డు సభ్యులు తునికి స్వరూప నరేష్, ఎరుకలి రజిత కిషన్, తాడేంలత శ్రీనివాస్, ఎరుగోక్కుల రేవతి బాలయ్య, బాణాల రాజు, గుండెల్లి శ్రీనివాస్, వంకాల మహేష్, మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి,పర్వతి రామచంద్రం,మాజీ ఎంపీటీసీ తునికి లక్ష్మి మల్లయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ వంకల బుమయ్య,బొమ్మ మహేష్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ తాడేం శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ తాడేం లచ్చయ్య, పర్వతి అంజయ్య, కుస మల్లయ్య, కట్ట గణేష్, పచ్చిమట్ల శ్రీనివాస్, కట్ట తిరుపతి,కూతురు బక్కయ్య లింగంపల్లి సింగారయ్య, ఎరుగోక్కుల దేవయ్య, వంకల లక్ష్మీరాజాం, బొంగోని మల్లయ్య, గుండెల్లి హన్మాండ్లు, ఊరగొండ వేణు, ఎరుగోక్కుల రమేష్ తదితరులు తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది ఇచ్చట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# జర్నలిస్టు మిత్రులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వర్షాకాలంలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు ఉపయోగపడేలా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు, వర్షాలు, ఇతర ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు సమయానుకూలంగా సమాచారాన్ని చేరవేస్తూ జర్నలిస్టులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటించే మీడియా ప్రతినిధులకు రెయిన్‌కోట్లు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిపాలనకు మీడియా ఎల్లప్పుడూ సహకరిస్తోందని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్ వి గిరి, డిపిఆర్ఓ తిరుమల, డిపిఓ మురళి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి







## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం హైదంబాద్ నుండి అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోళ్లు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న నిర్వహించనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాల్లో 208 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 72,956 మంది విద్యార్థులు హాజరుకానున్నందున అన్ని జిల్లాలు సమగ్ర ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

పరీక్ష నిర్వహణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, రాష్ట్ర , జిల్లా స్థాయి సమన్వయ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై వెంటనే స్పందించి, తప్పుడు ప్రచారాన్ని అరికట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , ప్రశ్నపత్రాల రవాణా, అభ్యర్థుల నమోదు, బయోమెట్రిక్ ధృవీకరణ, తనిఖీలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 4,488 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు పేర్కొన్నారు. 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 13,577 కోట్ల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒక్కో బస్సు చొప్పున మొత్తం 553 బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిని జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు అందజేయనున్నట్లు , సభకు సంబంధించిన ఏర్పాట్లు, మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫాంలు, ఇతర అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై నిరంతర నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని , మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం ప్రతి కేంద్రంలో మహిళా కానిస్టేబుళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డులో శనివారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి కుటుంబం చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువల పూడిక తొలగింపు, నీరు నిల్వ కాకుండా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారులు ,వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా , సురక్షితంగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఎన్.వై. గిరి, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తాసీల్దార్ హిమబిందు, పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే లక్ష్యం -- ప్రజల్లో చైతన్యం నింపుతున్న కామారెడ్డి షీ టీమ్











## సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మహిళలపై వేధింపుల నివారణకు అవగాహన కార్యక్రమాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు కామారెడ్డిలోని కిసాన్ షాపింగ్ మాల్, ఎల్లారెడ్డి మండలం సోమర్‌పేట్ గ్రామం మరియు బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించగా, సుమారు 330 మంది ప్రజలు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది లింగ సమానత్వం, మహిళలపై వేధింపులు, సోషల్ మీడియా వేధింపులు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై దాడులు, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, సైబర్ బులీయింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే షీ టీమ్ అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు, బాలికలకు ఎలా ఉపయోగపడుతుంది, వేధింపులు ఎదురైనప్పుడు ఎలాంటి సహాయం అందిస్తుంది అనే విషయాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం సంబంధిత హెల్ప్‌లైన్లను సంప్రదించాలని సూచించారు. అలాగే కామారెడ్డి షీ టీమ్ నంబర్ 8712686094 ద్వారా కూడా సహాయం పొందవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా నిర్భయంగా షీ టీమ్‌ను సంప్రదించాలని, వారి భద్రత కోసం షీ టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు4

# గ్రామసభలతో ప్రజా సమస్యల పరిష్కారం

### - పచ్చదనం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి అవసరం

### - కలెక్టర్ చిత్రా మిశ్రా

**కొత్తపల్లి మండలం 06నీలగిరి వార్త:**

బద్దిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు. గ్రామసభల ద్వారా ప్రజా సమస్యలు గుర్తించి త్వరగా పరిష్కరించవచ్చని ఆమె పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి భద్రత, పైపులైన్ మరమ్మత్తులు, నీటి ట్యాంకుల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పచ్చదనం, పారిశుద్ధ్యం, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చిన గ్రామాలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని తెలిపారు. గ్రామస్తుల సమస్యల పరిష్కారం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి ఆర్డీవో వెంకటరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం తదితర అధికారులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధి పనులపై అధికారుల నిఘా..

### ద్వారకపూర్‌లో ఎంపీఓ తనిఖీ

### రికార్డుల పరిశీలన.. కంపోస్ట్ షెడ్, నర్సరీ, క్రిమిటోరియం సందర్శన.

**తాండూర్;నీలగిరి వార్త:**

యాప్ ఇన్‌స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్ ద్వారకపూర్ గ్రామపంచాయతీని సందర్శించి పలు అభివృద్ధి పనులు, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోని అన్ని పరిపాలనా రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, రికార్డుల నిర్వహణలో పాటించాల్సిన విధివిధానాలపై పంచాయతీ కార్యదర్శి కార్తీక్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని కంపోస్ట్ షెడ్, క్రిమిటోరియం, నర్సరీలను సందర్శించి వాటి నిర్వహణ తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పనులు నిర్వహించాలని, పారిశుద్ధ్యం, హరితహారం, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కార్తీక్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ముదిరాజ్ ప్రతిభా పురస్కారాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి విద్యానగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ హాల్‌లో, "ముదిరాజ్ ప్రతిభా పురస్కారాలు-2026" వేడుకను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం మన అందరికీ ఎంతో గర్వకారణం. ముందుగా, ఇటీవల విడుదలైన టెన్త్ మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధించిన మన ముదిరాజ్ ముద్దు బిడ్డలందరికీ నా తరపున, మన సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు! ముఖ్య అతిథులకు వందనాలు అని చైర్ పర్సన్ తెలియజేశారు. అలాగే ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానం పలికి, మన పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ (కామారెడ్డి జిల్లా) పున్న రాజేశ్వర్ ముదిరాజ్ కి మరియు కమిటీ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు. ప్రియమైన విద్యార్థులారా! మీ కష్టానికి, క్రమశిక్షణకు దక్కిన ప్రతిఫలమే ఈరోజు మీరు అందుకోబోయే ఈ ప్రతిభా పురస్కారం. విద్యా రంగంలో మీరు సాధించిన ఈ విజయం కేవలం ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మన ముదిరాజ్ సమాజానికి మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను. "చదువే మనకు నిజమైన ఆస్తి. ఆ చదువుతోనే మన సమాజం మరింత ముందుకు వెళ్తుంది." ఈ కార్యక్రమం కేవలం అవార్డులు ఇవ్వడానికే కాదు, చదువుకుంటున్న మిగతా విద్యార్థులలో కూడా ఒక కొత్త స్ఫూర్తిని, పట్టుదలను నిపడానికి ఎంతగానో తోడ్పడుతుంది. మరొక్కసారి విజయం సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో కాళ్ళ గంగరాజు, కౌన్సిలర్లు కాళ్ళ గణేష్, బాు, అరవింద్, నందరమేష్, బిక్షపతి, నీలా నాగరాజు, లింబాద్రి, పరమేశ్వర్ బర్ల స్వామి, బట్టు నర్సింలు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలు

**హుజురాబాద్ రూరల్/ జూన్ 06నీలగిరి వార్త::**

పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలకు హాజరయ్యారు. 1, 13, 16, 17వ వార్డుల్లో నిర్వహించిన సభల్లో స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వార్డు ప్రజలు తమ సమస్యలను వార్డు అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి తెలియజేయాలని చైర్‌పర్సన్ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, వార్డు కౌన్సిలర్లు, అంగన్‌వాడీ సూపర్వైజర్ రమ్య, ఐసీడీఎస్ సిబ్బంది సుగుణ, ప్రతిభ, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో మేకల మారుతి యాదవ్‌కు చోటు

**కమాన్ పూర్ నీలగిరి వార్త: జూన్ 6.**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ అధ్యక్షులు లయన్ మేకల మారుతి యాదవ్ పదవి కాలం జూన్ 30న ముగుస్తుంది. అయితే వీరి నాయకత్వంలో క్లబ్ చేస్తున్న సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ జిల్లా క్యాబినెట్‌లో నేశారు. జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ నెల 7వ తేదీన కరీంనగర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తనను జిల్లా క్యాబినెట్‌కు ఎంపిక చేసిన జిల్లా గవర్నర్ మోర బద్రేశం, ఉప గవర్నర్లు గుటుక చంద్రప్రకాశ్, ఉదరి చంద్రమోహన్‌లకు, అలాగే సహకరించిన రీజినల్ చైర్మన్ శశాంక్, జోనల్ చైర్మన్ వెంకటేశ్వర్లు కి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులందరికీ మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా క్యాబినెట్‌లో స్థానం దక్కిన మేకల మారుతి యాదవ్‌కు క్లబ్ సభ్యులు, లయన్స్ నాయకులు మరియు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# సురక్షితమైన పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### -మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

### -మంథని మున్సిపాలిటీలో 6, 7, 8, 9 వార్డుల వార్డు సభలు నిర్వహణ

**మంథని ప్రతినిధి,నీలగిరి వార్త: జూన్ 06:**

భవిష్యత్‌లో సురక్షితమైన పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంపకం చేపట్టాలని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రజల కోసం నాగులమ్మ దేవాలయం వద్ద, అలాగే 7, 8, 9వ వార్డుల ప్రజల కోసం రావుల చెరువు కట్ట హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో వార్డు సభలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల (చెత్త) నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త మరియు ప్రత్యేక జాగ్రత్త చెత్తను నాలుగు వర్గాలుగా వేరు చేసి మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. అలాగే ఇంకుడు గుంతల నిర్మాణం, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, , త్రాగునీటి నిర్వహణ, రోడ్లు, వీధి దీపాల సంరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డు ప్రజల సమస్యలను తెలుసుకొని వారి నుండి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని తహశీల్దార్ అరిఫొద్దిన్, ఎంఎల్‌హెచ్‌పి శంకరమ్మ, స్థానిక కౌన్సిలర్లు పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, ఎల్లేంకి వంశీధర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెంపొందించాలి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

**నీలగిరి వార్త::**

, నేరస్తులకు శిక్ష పడడంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. శనివారం సీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోర్టు డ్యూటీ,కోర్టు లైజనింగ్ పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, శారీరక దాడులు తదితర కేసుల్లో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడే విధంగా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, బలమైన సాక్ష్యాధారాలను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయస్థానంలో సమర్థవంతంగా కేసులను వాదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నేరస్తులకు శిక్ష పడడం ద్వారా బాధితుల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం పెరుగుతుందని, సమాజంలో నేరాల నియంత్రణకు కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎన్‌బీడబ్ల్యూలు (చీదీఔం), సమన్లను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. కేసులు విచారణలో ఉన్నప్పుడు కేవలం కోర్టుకు హాజరుకావడం మాత్రమే కాకుండా, నిందితులకు శిక్షలు పడేలా చూడటం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. సరైన సమయంలో సమన్లు జారీ చేయడం, అవసరమైతే నిందితుల ఆస్తులను జప్తు చేయడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టాలన్నారు. రామగుండం కమిషనరేట్ పనితీరు కోర్టు డ్యూటీ,లైజనింగ్ అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా బాధితులు పోలీసులను ఎంతో నమ్మకంతో ఆశ్రయిస్తారని, నేరస్తులకు శిక్ష పడేలా చేసి వారికి భరోసా కల్పించడం పోలీసుల బాధ్యత అని పేర్కొన్నారు. సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక ఆధారాలు, వైద్య ఆధారాలను సమగ్రంగా సేకరించి కోర్టుకు సమర్పిస్తేనే నేరస్తులకు శిక్ష విధించడం సాధ్యమవుతుందని తెలిపారు. తద్వారా నేరస్తుల్లో నేరాలకు పాల్పడాలనే ఆలోచనకే భయం కలిగే పరిస్థితి రావాలని అన్నారు. రానున్న రోజుల్లో నేరాల నిరూపణ శాతాన్ని మరింత పెంచి, నిందితులకు శిక్షలు పడేలా చేయడం ద్వారా బాధితుల్లో పోలీస్ వ్యవస్థపై మరింత విశ్వాసం పెంపొందించాలన్నారు. నేరం జరిగిన వెంటనే,ఆ సంఘటన ప్రభావం తగ్గకముందే శిక్ష విధించబడితే అది నేరస్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. కాంటెస్టెడ్ కేసుల్లో నిందితులు బాధితులను బెదిరించడం లేదా ఇతర ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉంటుందని,అలాంటి సందర్భాల్లో కోర్టు డ్యూటీ అధికారులు బాధితులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత ఎస్‌హెచ్‌వో, ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఎప్పటి కప్పుడు సీసీలను పరిశీలిస్తూ, సాక్షులు మరియు ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బందికి వృత్తిపరంగా లేదా వ్యక్తిగతంగా ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. సమర్థవంతంగా పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహకాలు తప్పకుండా ఉంటాయని పేర్కొన్నారు.



మీ పనితీరుతోనే బాధితులకు న్యాయం చేస్తూ,పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పలు కేసుల్లో నిందితులకు శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బంది,కోర్టు లైజనింగ్ అధికారులను పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, ఎస్ఐ వినీత,కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటం

### భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్‌లోకి తాండూర్ ఆటో కార్మికుల భారీ చేరికలు

**తాండూర్‌నీలగిరి వార్త::**

తాండూర్ మండల ఆటో యూనియన్‌కు చెందిన పలువురు ఆటో కార్మికులు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ)లో భారీగా చేరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా చేస్తున్న నిరంతర పోరాటాలను గుర్తించి ఈ చేరికలు జరిగినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రత్నం శ్రీనివాసులు, మండల సలహాదారుగా బండి చందు, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జిగా శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా పోశంలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా మాట్లాడుతూ, రాష్ట్ర అధ్యక్షులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆటో కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, హక్కుల సాధన కోసం అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఆటో కార్మికులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్నం శ్రీనివాస్, బండి చందు, శ్రీకాంత్, పోశం, లింగమూర్తి, సాగర్, జగదీష్‌తో పాటు తిర్యాని, రేచిని ప్రాంతాలకు చెందిన ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలు ప్రారంభం.





**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 5,**

**నీలగిరి వార్త::**

జయశంకర్ భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియం లో శుక్రవారం రాత్రి నిర్వహించిన 11వ యూత్ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్-2026 కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపీ గారు బాస్కెట్ బాల్ గోల్ వేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రపంచ బాస్కెట్‌బాల్ దిగ్గజం మైఖేల్ జోర్డాన్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువ క్రీడాకారులు తమ లక్ష్యాల సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా మరింత కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. తాను ఎంబీబీఎస్ చదివే రోజుల్లో ఒకటి రెండు సార్లు బాస్కెట్ బాల్ ఆడానని, క్రికెట్ కూడా ఆడానని, బాస్కెట్‌బాల్ అంటే తనకు ఎంతో ఇష్టమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. భూపాలపల్లిలో నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున విద్యార్థులు, క్రీడాకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శారీరక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలవాలని, ఖేలో ఇండియా కార్యక్రమాల స్ఫూర్తితో ఒలింపిక్ స్థాయి క్రీడా వాతావరణం రాష్ట్రంలో ఏర్పడేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులను ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం స్పోర్ట్స్ స్కూల్‌ను మంజూరు చేసిందని తెలిపారు. అలాగే హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచెర్ల వద్ద 30 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ అవకాశాలు, ప్రోత్సాహకాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఎంపీ, ఈ పోటీల్లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్, బాస్కెట్ బాల్ స్టేట్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, సింగరేణి జీ ఎం రాజేశ్వర్, జెన్ కో సి ఈ ప్రకాష్, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, జిల్లా స్పోర్ట్స్ అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికార లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ రాజుకు అంతిమ వీడ్కోలు

### కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి:నీలగిరి వార్త:: జూన్ 6**

ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ రాజు అంత్యక్రియలు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఆదేశాల మేరకు కార్యక్రమం శుక్రవారం పిడుగుపాటుకు గురై మృతి చెందిన కానిస్టేబుల్ రాజు స్వగ్రామం ఉల్పరలో అంతిమ సంస్కారాలు నిర్వహించిన పోలీస్ శాఖ రాజు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పోలీస్ శాఖ తరపున కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం చెక్కు అందజేసిన అడిషనల్ ఎస్పీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని పోలీస్ శాఖ హామీ మామిళ్ళపల్లి గ్రామ సమీపంలో పిడుగుపాటుకు గురై రాజు మృతి అంత్యక్రియల్లో ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా, శివాజీ పాల్గొన్నారు ఉప్పునుంతల ఎస్సై మహేష్‌తో పాటు జిల్లా పోలీస్ సిబ్బంది హాజరు రాజుకు పోలీస్ శాఖ గౌరవ వందనం మధ్య అంతిమ వీడ్కోలు పోలీస్ అధికార లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ రాజుకు అంతిమ వీడ్కోలు.






# కమాన్ పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

## సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్.

**కమాన్ పూర్‌నీలగిరి వార్త:: జూన్ 6.**

కమాన్ పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని గ్రామ సర్పంచ్ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభను సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. గ్రామ సభలో వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ -- మన సంరక్షణ, మొక్కల పెంపకం




-- వాటి సంరక్షణ, ఓటర్ల జాబితా భద్రత మరియు సమగ్ర నిర్వహణ, వరదల నివారణ చర్యలు మరియు భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. . ఇట్టి కార్యక్రమంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, ఎంపీడీవో సాదినేని ప్రియాంక, ఎస్సై కొట్టే ప్రసాద్, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ సల్మా బేగం, ఎన్పీడీసీఎల్ ఏ ఈ అశోక్ కుమార్ , కృషి విజ్ఞాన్ కేంద్రం డాక్టర్ శ్రీనివాస్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ ప్రణవ్, మరియు వార్డు సభ్యులు మిట్ట సందీప్, గుంజపడుగు నవీన్, కమ్మగోని మౌనిక, మల్లరపు మానస, మేడగోని సత్యమ్మ, పచ్చునూరి రాజ్ కుమార్, బోగే లక్ష్మీ, మెరుగు కుమార్, గోడిసెల లింగస్వామి, తూటి రాజు, మరియు ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎం లు ,వివోఏలు లు, అంగన్వాడీ టీచర్ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండా నాగరాజు కు నివాళు లర్పించిన తెలంగాణ ఉద్యమకారులు

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త: జూన్ 06:**

తెలంగాణ అమరవీరుడు గుండా నాగరాజు వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని బస్టాండు ఎదురుగా గల నాగరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి డాక్టర్ కావటి సతీష్, ఉద్యమ నాయకులు తోకల మల్లేష్, చిదురాల మధుకర్ రెడ్డి, ముస్కె ఈశ్వరమ్మా, మిరల రామిరెడ్డి, ఆకుల అరుణ్, కొరవేణి కుమార్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

